26–05–2020,

అమరావతి.

- సీఎం క్యాంపు కార్యాలయంలో మన పాలన–మీ సూచన కార్యక్రమం
- రెండో రోజు కార్యక్రమంలో భాగంగా వ్యవసాయం–అనుబంధ రంగాలపై మేధోమథనం.
- వ్యవసాయం– అనుబంధ రంగాలపై నిపుణులు, లబ్ధిదారులతో ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్ ముఖాముఖి.

**మారుతీప్రసాద్, గుండ్లపల్లె, గ్రామం, బెలుగుప్ప, అనంతపురం**

అనంతపురంలో ఒక సంవత్సరం వర్షం పడితే ఆ సంవత్సరం దిగుబడి వచ్చేది కాదు, దిగుబడి బాగా వస్తే మార్కెట్ సౌకర్యం తక్కువగా ఉండేది. కరువు ప్రతీసంవత్సరం ఎలాగూ వస్తూనే ఉంటుంది, కాకపోతే ఆ కరువును ఎట్లా తట్టుకోవాలని చెప్పి ఏపీడీఎంపీ పల్లెల్లో కార్యక్రమాలు చేసేది. దాంట్లో మేం ఒక సంఘం రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. దీంట్లో మా సంఘం తరపునుంచి మేం రైతులంతా చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. కాకపోతే ఈ సంవత్సరం విత్తనోత్పత్తి మీద చేయగలిగాం. గతంలో మాకు నాసిరకం విత్తనాలు దొరికేవి.. పంటభూమిలో వేస్తే మొలక తక్కువగా వచ్చేవి. అంటే సరిపోయిన విత్తనం దొరికేదు కాదు. మీరు వచ్చినంక మండలస్థాయిలో విత్తనాలను గ్రామ స్థాయిలోకి తీసుకురావడంలో మీరు చేసిన కృషిని మేం అభినందిస్తున్నాం. ఎందుకంటే మండలానికి వెళ్లాలంటే చాలాశ్రమ, రవాణా సౌకర్యం తక్కువ, ఒక మండలంలో 34 నుంచి 40 గ్రామాలుంటున్నాయి. అందరూ కూడా ఆ తొక్కిసలాటలో చాలామంది ఇబ్బందులు పడినారు. ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ మీరు తెచ్చినటువంటి గ్రామసచివాలయాలు అయితే నేమి, రైతు భరోసా

కేంద్రాలైతే నేమి గ్రామ స్థాయిలో ఉండటం మూలాన మాకు ఆ సమస్య చాలా వరకు తీరిపోయింది. దీనివలన మంచి విత్తనం, మనతో గ్రామంలో ఉన్న రైతుతోనే మనం సేకరించగలిగాం. మీరు చెప్పిన ట్లు మన విత్తనం మన చెంతకే. .మనం పండించిన పంట మన చెంతకే అంటే మన దగ్గరే దొరకుతుంది. చాలా సంతోషంగా ఉంది సార్. గత సీజన్‌లో 17 క్వింటాళ్లు విత్తనాలను మనం సేకరించగలిగాం. ఈ విత్తనాన్ని బోరు వసతి కింద, నీటి వసతి కింద ఉన్న రైతులకు ఇవ్వగలిగాం. ఈ 17 క్వింటాలను 104 క్వింటాళ్లు చేయగలిగాం. అంటే పోయిన సంవత్సరం మీ దయ వలన, మీ ప్రభుత్వం వచ్చిన దయవలన వర్షాలు బాగా పడినయ్, తర్వాత మీరు చెప్పినటువంటి కార్యక్రమం తొమ్మిది గంటలు నిరంతరాయంగా విద్యుత్ వచ్చింది. గత ప్రభుత్వంలో ఏ అర్ధరాత్రిపూటే కరెంటు వచ్చేది మేమందరం కూడా రాత్రిపూట పోవాలంటే చీడ, పీడల బెడద, జంతువులు బెడద ఎక్కువగా ఉండేది. మేం ఇళ్లు వదిలిపోయిన తర్వాత తిరిగి ప్రాణాలతో వస్తామో లేదోనన్న భయం ఉండేది. మీరు వచ్చిన తర్వాత పగటిపూట తొమ్మిది గంటలు నిరంతరాయంగా ఇస్తున్నారు. దానివల్ల మేం పంట ఎండిపోకుండా పంటను కాపాడుకోగలుగుతున్నాం. దీనివల్ల మేం చెప్పేదేమిటంటే మేము, ఖరీప్ సీజన్‌లో 17 క్వింటాళ్ల విత్తనాన్ని ఎలా సేకరించి ఆ ఖరీప్ సీజన్ ఆఖరుకంటా 104 క్వింటాళ్లు చేసినాం, ఇప్పుడు వచ్చేటప్పటికి ఆ 104 క్వింటాళ్లను 654 క్వింటాళ్లు చేశాం.మీరు కనీస మద్ధతు ధర 5090 రూపాయలని 6100 రూపాయలు చేయగలిగారు. దీనివల్ల రైతు అదనంగా వేయి రూపాయలు లాభం పొందినాడు. మీకు ఇంకో విషయం చెపుతున్నా సార్, 6100 రూపాయలు కంటే ఎక్కువగానే రైతు అమ్ముకోగలిగాడు. దళారీ వ్యవస్థ ఇందులో లేదు. మీరు పెట్టిన రేటు ఏదైతే ఉందో... అంతకంటే తక్కువకు అమ్ముడుపోలేదు కాబట్టి రైతులంతా సంతోషంగా ఉన్నారు. ముఖ్యంగా ఈ 6100

రూపాయలు ధర మాకు సంతోషంగా ఉంది. గత ప్రభుత్వం మాకు మద్ధతు ధర వచ్చేది కాదు. ఆ ధర కూడా డబ్బులు ఇస్తే మా అకౌంట్‌లోకి వచ్చేది లేనిదీ నమ్మకం కుదిరేదు కాదు. మీరు వచ్చిన తర్వాత మీరు చెప్పినట్లుగానే మా గ్రామంలో వేరుశెనగ ఇచ్చినాం, తర్వాత మొక్కజొన్న ఇచ్చినాం, ఇచ్చిన వారం రోజుల్లోగానే మా అకౌంట్లో డబ్బులు పడ్డాయి. దాని వల్ల మేం చాలా సంతోషంగా ఉన్నాం. మీ ప్రభుత్వం మీద మాకు నమ్మకం కుదిరింది. రెండోది మీకు ముఖ్యంగా ఏం చెప్తున్నానంటే నాకు ఇద్దరు పిల్లలు, వ్యవసాయం చేయడం మూలానా నా దగ్గర అంత డబ్బులేదు, పై చదువులు చదువుకోవాలంటే చదవలేకపోయినాం. కనీసం మన పిల్లలైనా చదివిద్దామనుకుంటే... నేనొచ్చేటప్పకి నా దగ్గరా డబ్బులు లేవు. అంటే మా నాన్న దగ్గర డబ్బుల్లేవు, నేనొచ్చటప్పటికీ నా దగ్గరా డబ్బుల్లేవు సార్, మీరు పెట్టినటువంటి అమ్మఒడి ఏదైతే ఉందో దానివల్ల అకౌంట్లో మా భార్య అకౌంట్లో నాకు డబ్బులు పడినయ్, దీనివల్ల ప్రతీ తల్లి కూడా చాలా సంతోషపడింది. ఎందుకంటే కాన్వెంటుకెళ్లి చదవాలంటే డబ్బులు కావాలి, గవర్నమెంటు స్కూల్లో విద్యాబోధన సరిగ్గా ఉంటుందో లేదో నమ్మకం లేదు, అందువల్ల ప్రతీ తల్లీ కూడా కొంచం మధన పడుతూ ఉండేది, అరె నా కొడుకు చదవలేదే, ఎట్లబ్బా నా కొడుకును చదివించేదని అని చెప్పేసి, మీరు పెట్టిన ఈ అమ్మఒడి స్కీం ప్రతీ అమ్మకూ సంతోషం సార్. ముఖ్యంగా గవర్నమెంట్ స్కూల్ ఎట్లుండేదంటే గత ప్రభుత్వంలో భోజన సదుపాయం సరిగ్గా ఉండేది కాదు, ఎక్కడైనా చూడండి పిల్లలు ఆ స్కూల్‌లో భోజనం చేయకుండా ఇంటికొచ్చి భోజనం చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. కానీ మీరు పెట్టిన మెనూ ఎక్కడా చూడలేదు సార్, మా పిల్లలైతే ఇంట్లో భోజనం చేసి వెళ్లండి అంటే ఏం అవసరం లేదు స్కూళ్లో మంచి భోజనం పెడతా ఉన్నారు అని చెప్పేసి స్కూల్‌కి వెళ్తున్నారు. మేం ఇంట్లో కూడా అలాంటి భోజనం పెట్టలేకపోయినం. దీనివల్ల ఏమవుతుందంటే.. .మా

పిల్లలను నేను మామూలుగా అడిగితే... మీరు ఇవ్వాళ ఎందుకు కచ్చితంగా స్కూలుకి పోవాలి అని అంటే  అయ్యా మా జగన్మోహన్ రెడ్డి గారు మా అకౌంట్‌లో డబ్బులు వేస్తున్నారు, మ కోసం కష్టపడుతున్నారని చెప్తున్నారు. చిన్నపిల్లలు వాళ్లు నా కొడుకు మూడో తరగతి చదువుతున్నాడు, వాడికి ఇంత తెలివి ఎట్లొచ్చిందో నాకు తెలియదు.  ఈరోజు ఊరికి పోదాం స్కూలుకు వద్దులే అంటే లేదు, లేదు నాన్నా నేను కచ్చితంగా స్కూల్‌కి పోవాల్సిందే, స్కూలుకి పోకపోతే జగన్మోహన్ రెడ్డి గారు నాకు అకౌంట్లో డబ్బులు వేయరు అని అంటున్నాడు. నాకు సానా సంతోషమేసింది. అంటే ఆ మూడో తరగతి చదువుతున్న పిల్లాడికి ఇంత తెలివి ఎట్లొచ్చిందో తెలియదు. ఇంకో విషయం మీకు చెప్పాలనుకుంటున్నాను.. ఇంగ్లిషు మీడియం చదవాలంటే చాలా కష్టం నేను చదవలేకపోయాను, కానీ మీరు పెట్టిన స్కీం ఏదైతే ఉందో దాని వల్ల మా ఇద్దరు పిల్లలను కూడా ఇంగ్లిషు మీడియంలో చేర్పించగలిగాను. అది కూడా ఊర్లో ఉన్నటువంటి ప్రభుత్వపాఠశాలలోనే. రెండోది మీకు ఇంకో విషయం చెప్తున్నాను. మండల స్థాయిలో ఉన్న కార్యక్రమాలన్నీ గ్రామస్థాయిలో చేస్తున్నారు. మేం పండించిన పంటని నిలుపుకోడానికి మా దగ్గర సరైన గౌడెన్స్ లేవు, దాని వల్ల మీరు గ్రామస్థాయిలోనే చిన్నపాటి మినీ గౌడెన్లు కల్పిస్తే మేం చాలా సంతోషంగా ఉంటాం. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములంటూ ముగించిన ప్రసాద్..

అనంతరం జోక్యం చేసుకున్న సీఎం ఈ సంవత్సరం కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్లు పెడుతున్నామని, ఈ సంవత్సరం అంతా దానిమీదే ఫోకస్ పెడుతున్నామన్నారు.  కోల్డ్ స్టోరేజెస్, గోడౌన్స్, ప్యాకింగ్ అండ్ గ్రేడింగ్ వీటిని ఊరు స్థాయిలోకి తీసుకొచ్చేటటువంటి కార్యక్రమం మీదే ఫోకస్ పెడతా ఉన్నామన్నారు. ఎందుకంటే జనతా బజార్‌లు కూడా పెడతామని బదులిచ్చారు.

**రాఘవరెడ్డి, రిటైర్డ్ వైస్ ఛాన్సలర్, వ్యవసాయ విశ్వవిద్యాలయం.**

సీఎం గారు చెప్పినటువంటి విషయాలన్నీ కనుక ఆకలింపు చేసుకుంటే మేం అడిగేందుకు ఏమీ లేదన్న విధంగా వారు చెప్పారు. చేసి చూపిస్తున్నారు. ముందుగా ఏమన్నారంటే పాదయాత్రలో చూసి పలు కష్ట,నష్టాలన్నీ నేను తెలుసుకున్నానన్నారు. ఇవన్నీ చూసిన తరవాత గ్రామ స్థాయిలో ఉన్నటువంటి రైతులు ఎదుర్కునే నిరంతర సమస్యలని మీరు పరిగణలోకి తీసుకుని మొట్టమొదటగా ఈ రైతును ఏ విధంగా లాభసాటి వ్యవసాయంగా తీర్చిదిద్ది తద్వారా వారికి ఆదాయాన్ని పెంపొందించి తద్వారా వారి సంక్షేమానికి పాటు పడాలని అనుకుంటున్నారు. మొట్టమొదటిది గ్రామ సచివాలయాసప ఏర్పాటు చేశారు. ఈగ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రధానంగా 11 మంది వ్యక్తులతో ఏర్పాటు చేశారు. అగ్రికల్చర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వంటి వ్యక్తులతో ఏర్పాటు చేశారు. ఈ అగ్రికల్చర్ విషయాన్ని చూస్తే మండల స్థాయిలో ఉంటే అగ్రికల్చర్ ఆఫీసర్ గ్రామ స్థాయికి వచ్చారు. గ్రామ స్థాయిలో ఉన్నటువంటి కుటుంబాలన్నింటికీ కూడా ఎంత ఏరియా ఉంది, ఏ పంట వేస్తున్నాడు, ఎంత వేస్తున్నాడు అనేటువంటి వివరాలు తెలుసుకునేందుకు అవకాశం కల్పించారు. ప్రత్యేకంగా మన రాయలసీమలో చూస్తే ప్రధానంగా ఈ వేరుశెనగలాంటి పంటలు వేసుకుంటూ ఉంటారు. ఈ క్రాప్ ప్లానింగ్‌లో ప్రధాన అంశం ఏమిటంటే ఈ అగ్రికల్చర్ఆఫీసర్ ఎవరైతే ఉన్నారో వారు ఏ పంట వేసుకుంటే అనువుగా ఉంటుంది, లాభసాటిగా ఉంటుందా, నష్టం జరుగుతుందా అనేటటువంటిది కూలంకుషంగా తెలుసుకునే సర్వే అనేది నిర్ధారణ జరుగుతుంది. దానికి అనుగుణంగానే క్రాప్ ప్లానింగ్ చేసుకుని ఏ పంట ఏ సమయంలో ఎప్పుడు వేసుకుంటే మంచిగా ఉంటుంది, ఆ ఆ వేసుకున్నటువంటి పంట నుంచి దిగుబడులు ఎలా పెంపొందించుకోవాలి అనేటటువంటి అంశాలకు కూడా మీరు

ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇన్‌పుట్స్ అనేటటువంటివి రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇవ్వడం జరుగుతుంది. ఆ ఇన్‌పుట్స్ ఇచ్చేటప్పుడు కూడా నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేయాలనేటటువంటి సంకల్పం చక్కగా ఉంది. ఇందులో ప్రధానంగా చూసే అంశం విత్తనాలు. విత్తనాలు నాణ్యమైనవి వాడితే వరిలో అయితే రెండు బస్తాలు, వేరుశెనగలో అయితే రెండు మూటలు తప్పనిసరిగా పెరుగుతుంది. ఇలా దిగుబడి ఏ కొత్త ఇంట్రవెన్షన్ లేకుండా నాణ్యమైన విత్తనాలు  ఇస్తేనే పెరుగుతుందని దీన్ని మీరు ప్రారంభించారు. మామూలుగా సీడ్ రీప్లేస్‌మెంట్ రేటు అని చెప్పడం జరుగుతుంది. అంటే రైతులు ఎంత ఎక్కువ విస్తీర్ణంలో పెంచితే అంత ఎక్కువ దిగుబడులు పెరుగుతాయి. దానికనుగుణంగానే నా సబ్మిషన్ ఏమిటంటే ఈ సీడ్ ఎలాగైతే నాణ్యమైన విత్తనాలు తయారు చేస్తున్నామో, ఇంకా ఇతోధికంగా తయారు చేసి మనం ఎక్కువగా సరఫరా చేసినట్లైతే దిగుబడి స్థాయి గణనీయంగా పెరుగుతుందనేది ఒక అంశం. అలానే ఎరువులు, పురుగుమందులు నాణ్యమైనవి ఇస్తున్నారు. అవసరం మేరకు మాత్రమే వీటిని వినియోగించాలనేటువంటి మంచి సూచనలు... అంటే ఖర్చు తగ్గించుకోవడానికి ఎటువంటి కార్యక్రమాలు చేయాలనేది. అందులో భాగంగా సాంకేతిక పరంగా ఎప్పుడు ఏ అవసరానికి భూసారపరీక్షలు చేసుకుని ఎంత అవసరానికి ఎంత ఇవ్వాలో అనే సూచనలు చేసేందుకు మీరు ఏర్పాటు చేసినటువంటి అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఉపయోగపడతారనే అంశం ఉంది. అలాగే వరి విషయంలో కూడా వరి, చిరుధాన్యాలు, పల్సస్, ఆయిల్ సీడ్స్ కూడా మీరు ఇంతకముందు చక్కగా చెప్పారు. ప్రతీ గ్రామంలో ఏ పైరు వేసుకుంటే లాభసాటిగా ఉంటుంది, ఆ పైరు వేసుకుంటే లాభసాటిగా ఉంటుందని మనం సాంకేతిపరంగానూ అలానే రైతు అనుభవాన్ని గురించి మనం ఏర్పాటు చేస్తాం. కానీ మార్కెట్‌లో కూడా దానికి విలువ ఉంటుందా, ఉండదగా అనేటటువంటి దిశగా మీరు

ఆలోచిస్తున్నారు కనుక మార్కెట్‌లో దానికి విలువ ఉంటుందా, ఉండదా అనే దిశగా తమరు ఆలోచన చేస్తున్నారు కనుక ఇది చాలా చక్కగా ఉంటుంది.

ఉదాహరణకు కొత్తగా మనం బెంగాల్ గ్రామ్ అనే పంటను ఇంట్రడ్యూస్ చేశాం. అది గత పది–పదిహేను సంవత్సరాలుగా బాగా దిగుబడి పెరిగిపోయింది. రైతు లబ్ధి పొందేవాడు. కానీ గత ఐదు సంవత్సరాలుగా రేటు రావడం లేదు. ఇలాంటప్పుడు మనం ఏరియా అనేది తగ్గించుకోవాలి. తగ్గించినప్పుడు మనం ప్రత్యామ్నాయంగా ఏ పంటలు వేసుకోవాలి ఈ అంశాలన్నీ కూడా చక్కగా ఏర్పాటు చేసేందుకు ఈ రైతు భరోసా కేంద్రాలతో పాటు అందులో ఏర్పాటు చేసినటువంటి అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఇవి చాలా ఉపయోగపడతారు. మరో సబ్మిషన్ ఏమిటంతే ఈ వ్యక్తులు అందరినీ కూడా వారి వారి పనులు నిర్వర్తించేందుకు మీరు సుస్థిరంగా గ్రామ స్థాయి పరిపాలన ఏర్పాటు చేస్తే... అసలు పునాదే కాదు గ్రామ స్వరాజ్యం మీరు కలలు కనే çఅంశం ·తప్పనిసరిగా వస్తుంది. మీరు నిజమైనటువంటి దేవుళ్లు అవుతారనేటటువంటి ప్రగాఢ సంకల్పం నాకు ఉంది. ఇంకోక విషయం మీకు చేతులెత్తి నమస్కరించాలనేటటువంటి అభిప్రాయం ఉంది. మొదట్నుంచీ కూడా ఏముందంటే రాయలసీమవాసిగా మాకు నాలుగుసంవత్సరాలకొకమారు వర్షాలు పడతాయి. నా చిన్నప్పటికి ఇప్పటికీ వర్షపాతం తగ్గిపోయింది. నా చిన్నప్పుడు వరి అన్నం తినాలంటే మా ఊరు వచ్చేవారు ఇప్పుడు వరి అన్నం తినాలంటే వేరే ఊరు పోవాల్సిన పరిస్థితి. పెద్దాయన చేపట్టిన జలయజ్ఞం లో భాగంగా 23 ప్రాజెక్టులు మీరు పూర్తి చేస్తామని చెప్పారు. అదే అనుగుణంగా మేం కూడా గాలేరు–నగరి సుజల స్రవంతిలో ఉన్నాం. గత ప్రభుత్వంలో మీరు ఈ పార్టీకి సపోర్ట్ చేస్తున్నారన్న కారణంలో కాలువలు తవ్వుతూ రాజంపేట, వతులూరు ఆ ప్రాంతంలో నిలిపివేశారు. గత సీఎం గారు నాకు పరిచయమే ఆయనకు ఈ విషయం చెపితే

మీరు ముందు ఆ ఇష్యూ తేల్చుకొండి, తర్వాత మాట్లాడుదామన్నారు.  మా ప్రాంతాల గుండా నీరు పారిస్తే మా చెరువు నిండితే కింద నీరు పెరుగుతుంది. రాయలసీమ ఎడారిమాదిరిగా అయిపోతుంది.. మన రాష్ట్రంలో 8 లక్షల హెక్టార్ల వృధా భూములున్నాయి. నరేగా ద్వారా మట్టితీసే కార్యక్రమాలు చేస్తున్నారు. దానికి కొద్దిగా గ్రీనరీ పెంచే కార్యక్రమం చేయాలని విజ్ఞప్తి. ప్రతీసంవత్సరం కనీసం లక్ష–రెండు లక్షల హెక్టార్లలో గ్రీనరీ పెంచే కార్యక్రమం శ్రీకాకుళం నుంచి రాయలసీమ వరకు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. పండించే పంటలో కనీసం 30 శాతం పంటను కొంటామన్న మీ మాట చాలా చక్కనిది.  రైతు ముంగిటకే అన్ని సేవలు ఇస్తున్నారో వారి పంటను ప్రభుత్వమే తీసుకోవడం చాలా మంచి విషయం. మీరు రైతుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు గ్రామ స్థాయిలో చేయడం చాలా మంచి విషయం. రైతుకు వారికి కావాల్సిన సుస్థిరమైనటువంటి అన్ని కార్యకలాపాలు చేస్తున్నారు. రైతుకు ఇచ్చే కార్డులో ఆయన భూమికి విలువ కడితే బాగుంటుంది. మీరు అన్ని వేల ఉద్యోగాలు ఎలాంటి అవినీతికి తావులేకుండా నియామకాలు చేపట్టారు కాబట్టే వాళ్లు కూడా ఒక్క రూపాయికి కూడా తేడా లేకుండా పనిచేస్తున్నారు. ఒకవేళ ఎవరైనా ఆశపడ్డా కూడా పక్కవాళ్లు అడుగుతారని సిగ్గుపడైనా ఆ పని చేయరు.రైతులు మీరు చేస్తున్న కార్యక్రమాలన్నీ చూస్తుంటే భరోసాతో పాటు ఆత్మగౌరవాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేస్తున్నారు. రైతులు పట్టణాలకు వచ్చేటప్పుడు గౌరవంగా కూర్చోవడానికి ఏర్పాట్లు లేవు. నేను హర్యాణాలో ఈ ఏర్పాటు చూశాను. గతంలో వైయస్సార్ గారితో దీనిపై మాట్లాడాం. రాజన్న వసతి గృహాలు ఇవ్వాలన్న సంకల్పం అప్పుడే చేశాం. మీరు ఎక్కడ వీలైతే అక్కడ ఈ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రైతులు ఇన్ని మంచి కార్యక్రమాలను చేస్తున్న మీకు మీ కుటుంబాని రుణపడి ఉంటానని నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## పడాల భూదేవి, హిరమండలం, శ్రీకాకుళం జిల్లా

మా ఆదివాసీ సమాజం పడిన తపనకు మీరు పరిగణలోకి తీసుకుని మా ఆదివాసీ బిడ్డకే డిప్యూటీ సీఎం పదవిచ్చి మా జాతి కష్టాన్ని మర్చిపోయే వరం అందించారు. ఆరోగ్యం ఉంటే అన్నీ ఉంటాయని మీరు కోరుకుంటున్నారు. మా గిరిజన ప్రాంతాల్లో కనుమరుగవుతున్న చిరుధాన్యాలు ప్రతి ఒక్కరూ తినాలని , దాంట్లోనే సంస్కృతి ఉందని, దాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో మీరు మిల్లెట్స్ బోర్డు పెట్టారు. దానికి హర్షం వ్యక్తం చేస్తున్నాం. ఒకప్పుడు తృణధాన్యాలను పేదలతినే తిండి అనేవారు ఇప్పుడు ఆరోగ్యవంతమైన తిండి అంటున్నారు. క్వింటా ఒకప్పుడు 1400–1500 రూపాయలు ఉండే ధరని, ఒక్కసారిగా 3150 రూపాయలు చేసిన ఘనత మన ప్రభుత్వానికి, మీకే దక్కింది. దానికి మా రైతులు తరపున కృతజ్ఞతలు. శ్రీకాకుళం జిల్లాలో 38 మండలాలు ఉన్నప్పటికీ సీతంపేట 28 పంచాయితీల్లో 16 పంచాయితీలు మాత్రమే షెడ్యూల్డ్ ఏరియాగా ప్రకటించారు. మిగిలిన వాటిని కూడా షెడ్యూల్డ్ ఏరియాగా ప్రకటించాలని గతంలో వైయస్సార్ గారిని అడిగాం. ఆయన ఏదో ఒక రోజు అవుతుందన్నారు. మీ మీద ఆ నమ్మకంతో ఉన్నాం. గ్రామసచివాలయాలు, రైతుభరోసా కేంద్రాల ద్వారా తెలియని గిరిజన సమాజానికి పాలన అందించే ఘనత మీకే దక్కింది.రైతుభరోసా కేంద్రాలకి ఎఫ్‌పిఓలకు అనుసంధానం చేసి, గ్రామస్థాయిలో ఇంకా బలంగా ఉండేటట్టు తీర్చిదిద్దితే బాగుంటుంది. స్థానికంగా ఉండే (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్) ఎప్‌పిఓలను బలోపేతం చేస్తే బాగుంటుంది. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలను కూడా మేం రైతులతో కలిసి ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్నాం. చిరుధాన్యాలు పండిస్తున్నాం.. అవి బయకకు పోకుండా రక్తహీనతో ఉన్న చిన్నారులు, గర్భిణీ స్త్రీలు తినాలని ప్రయత్నం చేశాం. చిన్న పరిశ్రమ ఏర్పాటు చేశాం. పంట పండుతుంది మాకు

ధర మంచిగానే వస్తుంది. అయితే దాన్ని పాలసీ రూపంలో తీసుకొస్తే నిరంతం ఏ జిల్లాలో పండితే ఆ జిల్లాలో తినే విధంగా ప్రొత్సహిస్తే బాగుంటుంది. అక్కడి పండించే వారు మనగలుగుతారు. అటవీ హక్కుల చట్టం గురించి 30 వ తేదీన క్యాలండర్‌లో పొందు పర్చారు. నాన్నగారు ఉండేటప్పుడు ఈ చట్టం అమలైంది. మీరు దానికి రైతు భరోసా ఇవ్వడం సంతోషదాయకం. అది మా హక్కు అని మీరు చెప్పి రైతు భరోసా ఇచ్చి రైతుగా గుర్తించినందుకు మా సమాజమే మీకు ధన్యవాదములు తెలియజేస్తోంది. ఎన్‌ఆర్‌ఈజిఎస్‌ని వ్యవసాయశాఖకు అనుసంధానం చేస్తే బాగుంటుంది. వలసలు తగ్గుతాయి.

**సంజీవ్, డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్, ఐటీసీ.**

ఐటీసీ దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో చిత్తశుద్ధితో పనిచేస్తుంది. మీ రైతు భరోసా కేంద్రాలు చాలా బాగా పనిచేస్తున్నాయి. నా సలహా మీరు ఎందులో నిష్ణాతులో అదే చేయండి. చాలా రాష్ట్రాలు పరిశ్రలు అంటూ వెళ్తున్నాయి. అవన్నీ చెయ్యాల్సిన పనిలేదు. మనం వ్యవసాయంలో ముందున్నాం. దాని మీద మనం దృష్టి సారించాలి. మన బలమ్మేదే దృష్టి కేంద్రీకరించాలి. బ్రిటీష్ వారు మన దగ్గర నుంచి కాటన్ తీసుకెళ్లి దుస్తులు తయారు చేసేవారు. మనం ప్రధానంగా నాలుగైదు అంశాలపై దృష్టి పెట్టాలి. రైతులు, ఆర్బీకేలు, ఎఫ్‌పిఓలు, ల్యాబులుపై దృష్టి పెట్టాలి. ప్రధానంగా నాలుగైదు పంటలు వరి, మిరప, మామిడి, అరటి వంటి పంటలపై దృష్టి సారించాలి. వీటిపై ఫోకస్ పెడితే మనమేం ప్రపంచలోనే అందరికన్నా ముందుంటాం. కేంద్రం సైతం ఎగుమతుల్లో ముందుండేందుకు మన రాష్ట్రానికి సహకరిస్తుంది.  ఎగుమతులు ద్వారా మాత్రమే రైతులు సంపద పెరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ తో మన అరటి, మిరప ఏపి క్వాలిటీ సర్టిఫికేట్‌తో ఎగుమతి కావాలి.  మన రాష్ట్రం ప్రపంచంలో నాణ్యతతో కూడిన ఎగుమతిదారుగా గుర్తింపు పొందాలి.  అతిపెద్ద వ్యవసాయోత్పత్తుల ఎగుమతి కేంద్రంగానూ

గుర్తింపు పొందాలి. వ్యవసాయం, జనాభా, పరిమాణంలో మనం వియత్నాంను పోలి ఉంటాం. ఆ దేశం సాధించిన విజయాన్ని మనం కూడా కచ్చితంగా సాధించగలుగుతాం. మన లక్ష్యం అలాంటి ఐదారు క్లస్టర్లను ఏర్పాటు చేసి, వాటిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించాలి. ఐటీసీ బలంగా నమ్ముతుంది, ఆంధ్రప్రదేశ్ కచ్చితంగా వ్యవసాయంలో పవర్‌హస్‌గా మారుతుంది. రానున్న రోజులు వ్యవసాయానికి గోల్డెన్ ఇయర్స్ కానున్నాయి.

**గంగాధరం,ఆక్వారైతు, చల్లపల్లి గ్రామం, ఉప్పలగుప్తం, తూర్పుగోదావరి.**

చాలా మంది నాయకులు ఎన్నికలు ముందు వచ్చి చాలా హామీలిచ్చి నెగ్గిన తర్వాత వదిలేస్తారు. ఐదుసంవత్సరాల చివర్లో ఒకట్రెండు చేస్తారు. ఆక్వా రైతుగా ఈ రంగానికి మీరు ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కరెంటు బిల్లులు ఎక్కువుగా వచ్చేవి, కట్టలేకపోతే కరెంటు కట్ చేసిన సందర్భాలున్నాయి. మీరు సీఎం అయినవెంటనే యూనిట్ ధరను రూపాయిన్నరకే ఇచ్చి ఆక్వా రైతులను ఆదుకుని గొప్ప మేలు చేశారు. నేను నిజమైన లబ్ధిదారుడిని. ప్రభుత్వం మీద భారం పడుతున్నా మాకు ఇచ్చిన మాట కోసం మీరు చేసిన మేలుకు మా ఆక్వా రైతుల తరపున ధన్యవాదములు. కోవిడ్ టైంలో రెయ్యల ధరలుదారుణంగా పడిపోయాయి. వందకౌంట్ రెయ్యిలు 50–60 రూపాయలకు అమ్మిన పరిస్థితి. వెంటనే మీరు ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని మీరు ధర నిర్ణయించాలని చెప్పారు. మీరు ఆ టైంలో ఆదుకోకపోతే రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి. మీ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, మత్స్యశాఖ అధికారులు ధర నిర్ణయించారు. నేను మీ ముందు నిలబడి ఉన్నానంటే మీరు నిర్ణయించిన ధర వల్లనే. అడగక ముందే ఎరిగిన వారు దేవుడు, ఆ దేవు మీ రూపంలో మా రాష్ట్రానికొచ్చాడు. మీరే మరెన్నో కాలాలు నాయుకుడిగా ఉండి మా రాష్ట్రానికి సీఎంగా ఉండి ఈ పేద ప్రజలను

ఆదరించాలని కోరుకుంటున్నాను. నా కుమార్తె కూడా నాన్నగారు వైయస్సార్ గారు కట్టిన నూజివీడు ట్రిపుల్ఐటీలో చదువుతోంది. మాకు ఫీజు రీయింబర్స్ మెంట్ కూడా వచ్చింది. భవిష్యత్తులో కూడా ఆక్వా రంగంలో దళారుల ప్రమేయాన్ని తగ్గించి మాకు సరైన గిట్టుబాటుధర కల్పిస్తారని కోరుకుంటున్నానని గంగాధరం సీఎంకు విజ్ఞప్తి చేశారు.

అనంతరం జోక్యం చేసుకున్న ముఖ్యమంత్రి ...ఆక్వారంగంలో ధరల విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం ఇంతవరకు జరగలేదన్నారు. నిజంగానే ఆక్వా రంగంలో సిండికేట్ ప్రాబ్లం ఉంది. ఫీడు, మార్కెట్ ఈ రెండు అంశాల మీద కూడా వీటి ప్రభావం కూడా ఉంది. వీటిని కట్టడి చేయడం కోసం, ఫీడ్ను మార్కెట్ను నిజంగానే రైతులకు తోడుగా నిలబడేవారిని ఎంకరేజ్ చేయడం కోసం ఐక్యూఎఫ్ను తీసుకొచ్చే కార్యక్రమం చేస్తున్నామన్నారు. దానివల్ల స్టోరేజీ కెపాసిటీ పెరిగితే తప్పనిసరిగా రేటు మనం కంట్రోల్ చేసే స్థితికి వస్తుందని, అది కచ్చితంగా చేస్తామని స్పష్టం చేశారు.

**కోమరి రాజు, కావలి, నెల్లూరు, జిల్లా**

గత ప్రభుత్వంలో మత్స్య భరోసా కింద రూ.4వేలు ఇచ్చేవారు. అది చాలామందికి వచ్చేది కాదు. మీరు సీఎం అయినంక పదివేల రూపాయలు ఇచ్చేవారు. అది ప్రతీ ఒక్క అకౌంట్లో పడింది. ఎనిమిదో నెలలోనే, తొమ్మిదో నెలలోనే పడాల్సిన డబ్బులు ఐదో నెలలోనే పడటం మాకు చాలా ఆనందంగా ఉంది. అంతే కాకుండా గత ప్రభుత్వంలో 6 రూపాయలు డీజిల్ సబ్సిడీ ఇస్తుండేవారు. అదీ ఏడాది తర్వాత డబ్బులు ఇచ్చేవారు. ఇప్పుడు మీరు దాన్ని 9 రూపాయలు చేశారు. అది కూడా ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఇచ్చిన కార్డు తీసుకొనిపోతే అక్కడే వారు తొమ్మిది రూపాయలు సబ్సిడీ ఇస్తున్నారు. దీని వల్ల మాకు కుటుంబానికి నెలకి 3–4

వేల రూపాయలు ఆదాయం వస్తోంది. గత ప్రభుత్వం వేటకు పోయి మరణిస్తే రూ.5 లక్షలు అని చెప్పారు, మీరు వచ్చిన తర్వాత దాన్ని రూ.10 లక్షలకు పెంచారు. అదీ వెంటనే ఇస్తున్నారు. మొన్న కృష్ణా జిల్లాలో ఆరుగురు చనిపోతే వెంటనే డబ్బులు విడుదల చేశారు, చాలా సంతోషం. గుజరాత్ వలస పోయిన వాళ్లు 6వేల మందిని వెనక్కి రప్పించడానికి బస్సులు పంపించడంతో పాటు వాళ్లకి మనిషికి రెండువేల రూపాయలు ఇవ్వడం చాలా సంతోషం. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మా కల, దాన్ని నెరవేరిస్తే మా మత్స్య కారులు ఇటు చెన్నై, కర్ణాటక, గుజరాత్ వలసపోవాల్సి అవసరం ఉండదు. అది మీ చేతుల మీదుగా శంకుస్థాపన చేసి రెండేళ్లలో దాన్ని పూర్తి చేస్తారని మా ఆశ. మా నెల్లూరు జిల్లాకు అదీ మా మత్స్య కార గ్రామానికి రచ్చబండ కార్యక్రమానికి రావాలని కోరుకుంటున్నాం.

వెంగళరెడ్డి, మార్కాపురం, ప్రకాశం.

బీటెక్ చదివి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి వ్యవసాయం చేస్తున్నాను. గత ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అనే ఫీలింగ్‌ను మా పై రుద్దారు. రైతుకు కావాల్సిన కార్యక్రమాలు ఏవీ చేయలేదు. మీరు నవరత్నాలు ప్రకటించినప్పుడు ఈ రాష్ట్రంలో గత పాలకులు ఏం మిగిల్చారు, రాబంధులు మాదిరి పీల్చి పిప్పి చేశారు. ఇంక ఈయనేం చేస్తాడని మేం అనుకున్నాం.అయినా మా రాజన్న బిడ్డ మీద నమ్మకంతో తక్కువ పెట్టుబడి, తక్కువ వర్షపాతంతో సాగయ్యే చిరుధాన్యాల సాగును ఎంచుకున్నాం. మీరిచ్చిన రైతు భరోసా మొత్తం 13500 రూపాయలు 5 ఎకరాలు సాగు చేస్తున్న చిరుధాన్యాల సాగు రైతుకు 90 శాతం పెట్టుబడి ఖర్చులకు ఉపయోగపడ్డాయి. కోత కూలీలు తప్ప  ఐదెకరాల సాగు వ్యయానికి మీరిచ్చిన మొత్తం ఉపయోగపడినందకు ఒక చిరుధాన్యల సాగు రైతుగా మీకు రుణపడి ఉంటాను. అయితే తృణధాన్యాల కోతకూలీలు ఖర్చులు మాత్రం రైతులు భరించలేనివిగా ఉన్నాయి కాబట్టి

యాంత్రీకరణ కనీసం మండల స్థాయిలో అయినా, ఎప్పిఓల ద్వారా అయినా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అటవీ జంతువుల బారినుంచి పంట రక్షించేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తరపున తీసుకోవాలని కోరుతున్నాను. బీటెక్ చదవి చేసిన ఉద్యోగాన్ని వదిలేసి వచ్చిన నాకు ఒకప్పుడు రైతు అని చెప్పుకోవడానికి అవమానపడే రోజుల నుంచి ఇవాళ నేను రైతునని మీ వల్ల గర్వంగా చెప్పుకోగలుగుతున్నాను.

**రామచంద్రరాజు, ఫిష్ పార్మర్, ఏలూరు, పశ్చిమగోదావరిజిల్లా.**

పవర్ టారిఫ్ విషయంలో మీరు చేసిన రూపాయిన్నర ‡ యూనిట్ రేటు లేకపోతే మొన్నటి కోవిడ్ దెబ్బకు చాలామంది రైతులు తీవ్రంగా నష్టపోయావారు. ఈ విషయంలో గతవారం నెదర్లాండ్స్‌లో జరిగిన సదస్సులో రాబో బ్యాంకు, వ్యవసాయ ప్రాజెక్టులుకు అతిపెద్ద ఫైనాన్సింగ్ బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను ఉదాహరణగా తీసుకున్నారు. అది మనందరికీ గర్వకారణం. అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది. ఫీడ్ విషయంలో చాలా నష్టపోతున్నాం. ఆక్వా కల్చర్‌కి మన రాష్ట్రం అత్యంత అనువైన రాష్ట్రం. ఏడాది పొడవునా ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది కాబట్టి.. ఆ దిశగా మనం ప్రయత్నం చేయాలి. అడ్వైజరీ సర్వీసులుతో పాటు టెక్నాలజీ వింగ్ కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి.

మీరు చెప్పిన జనతాబజార్ చాలా అవసరం, కోవిడ్ లాంటివి వస్తే ఏం చేయాలన్నది ప్లాన్ అవసరం అది లేకపోతే మనం చాలా నష్టపోతాం. నిజానికి ఈ విషయంలో ప్రభుత్వ ఆలోచనకు హేట్సాప్ చెపుతున్నాం. మీ గైడెన్స్‌లో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటూ లాంగ్‌లివ్ చీఫ్ మినిస్టర్ గారు అంటూ ప్రసంగాన్ని ముగించిన రామచంద్రరాజు

**గోపీనాథ్ కోనేటి, కడప, కేపిఎంజి ప్రైవేట్ లిమిటెడ్.**

అగ్రికల్చర్ బియస్సీ చదివి కేపిఎంజి సంస్థలో పనిచేస్తున్నాను. రైతు భరోసా కేంద్రాలు పునాదిలాంటివి. వీటి వల్ల రైతులకు క్వాలిటీ ఇన్‌పుట్స్ ఎలా వస్తాయో పురుగుమందులు కూడా ఎక్కువ స్ప్రే చేయకుండా ఉపయోగపడతాయి. జిల్లాస్థాయిలో కూడా ఫుడ్ టెస్టింగ్ లేబరేటరీస్ ఏర్పాటు చేసి, ఏయే జిల్లాల్లో ఎంత పురుగుమందులు అవశేషాలు వస్తున్నాయని మనం టెస్ట్ చేయాలి. ఎవరైతే తక్కువ పురుగుమందుల అవశేషాలతో మంచి క్వాలిటీ తీసుకొస్తారో వారికి అవార్డులు ఇవ్వొచ్చు.దీనివల్ల మంచి క్వాలిటీతో రాష్ట్రాలకు, ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేయవచ్చు. ఈ పోటీతత్వాన్ని రైతులకు అలవాటు చేయగలిగితే మార్కెట్ ధరకు మించి ధర రైతులకు లభించే అవకాశం ఉంది. జనతా బజార్లలో గిట్టుబాటు ధర ఒక్కటే కాకుండా ప్రైమరీ వేల్యూ ఎడిషన్ చేయగలిగితే రైతులకు అదనపు ఆదాయం కూడా వస్తుంది. మన రాష్ట్రంలో పండించిన వ్యవసాయఉత్పత్తులను మన రాష్ట్రంలోనే అమ్మేటట్టు చేయాలి. అది ఈ జనతా బజార్లు ద్వారా చేయాలి.

**బలరామ రెడ్డి, వైయస్సార్ జిల్లా, అరటి రైతు.**

రైతు భరోసా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు ఇస్తే మంచి దిగుబడి వస్తుంది. ఈ క్రాప్ బుకింగ్ ద్వారా మనం పండించే పంటను మనమే కొంటే బాగుంటుంది. ప్రభుత్వమే కొని అవసరమైతే మార్కెటింగ్ చేయాలి.కోవిడ్ టైంలో అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోకపోతే తీవ్రంగా నష్టపోయి ఉండేవాళ్లు. రానున్న రోజుల్లో అరటి విస్తీర్ణం బాగా పెరుగుతుంది. చీనీ బెల్ట్ లో కూడా అరటి సాగు వైపు మొగ్గు చూపుతున్నారు.

దానివల్ల రాబోయే కాలంలో ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాటు చేసుకోవడంతో పాటు, విదేశాలకు ఎగుమతి కూడా పెంచాలి. మరోవైపు పంట మార్పిడి కూడా చేసుకోవాల్సి ఉంటుంది. కొత్త పంటల సాగువైపు వెళ్లాల్సిన అవసరం ఉంది. అరటిలో హెక్టారుకు అరవైవేలు మిగులుతుంది. కచ్చితంగా గెల కోతకొచ్చే టైంలో అకాల గాలులు వస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇచ్చేది హెక్టారుకు 25వేలు ఇస్తున్నారు. అది కూడా పెంచితే బాగుంది. కనీసం మొక్కులు డబ్బులు కూడా రావు. పులివెందుల ప్రాంతంలో ఎర్రవెల్లి ప్రాజెక్టు వైయస్సార్ గారి తర్వాత ఆలస్యం అయింది. దీన్ని కచ్చితంగా త్వరితగతిన పూర్తి చేసే ఏర్పాటు చేయమని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. అల్వలపాటు, గాలివీడు, కుందు, చక్రాయపేట ఈ ప్రతిపాదనలు వచ్చి ఉన్నాయి. ఇవి చేయాలని ప్రజలు కోరుతున్నారు. నియోజకవర్గంలో ట్రాన్స్ ఫార్మర్లు కొరత ఉన్నాయి. వాటిని మంజూరు చేయాలి. జీలుగ,జనుము సబ్సిడీ రూపంలో ఇచ్చే ఏర్పాటు చేయాలి. 18 రెవెన్యూ గ్రామాలు పులివెందుల మున్సిపాల్టీ పరిధిలో ఉన్నాయి. వాటిలో రైతుభరోసా కేంద్రం పెట్టాలి.

**బెల్లాన బంగారినాయుడు, గరికవలస, గుర్ల మండలం. విజయనగరం జిల్లా.**

మా గరికవలస గ్రామం గుండా మీరు పాదయాత్రలో వచ్చారు. విత్తనాలు కోసం మేం యాత్రలు చేయాల్సి వచ్చేది. మండల కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ దొరక్కపోతే జిల్లా కేంద్రాని వెళ్లాల్సిన పరిస్థితి. మీరు పెట్టిన రైతు భరోసా కేంద్రాల వల్ల మా గ్రామంలోనే నాణ్యమైన విత్తనాలు దొరుకుతున్నాయి. రైతుభరోసా డబ్బులతో విత్తనాలకు డబ్బులు కట్టి ఈ సభకు వచ్చాను.

రైతుభరోసా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వల్ల మాకు ఏ సమస్య వచ్చినా వెంటనే తెలుసుకోగలగుతున్నాం. పంట చూపించి సోకిన వ్యాధికి సరైన మందులు తెలుసుకోగలుగుతున్నాం. మీరు వచ్చిన తర్వాత సకాలంలో వర్షాలు పడి, గతం కంటే అధిక దిగుబడి వచ్చింది. మాకు పంటను నిల్వచేసుకునే అవకాశం లేదు, మినీ గోడౌన్స్ లాగా కట్టుకునేందుకు  రైతులకు సబ్సిడీ మీద ఇస్తే బాగుంటుంది. పశువులకు మంచి సెమెన్ కూడా ఇస్తే బాగుంటుందని ముగించారు.

అనంతరం సీఎం శ్రీ వైఎస్ జగన్ మాట్లాడుతూ అందరి సలహాలను తీసుకుంటామన్నారు. ఈ సలహాలను, సూచనలను తీసుకుని ఈ సంవత్సరం చేసినదానికన్నా రాబోయే సంవత్సరంలో ఇంతకన్నా గొప్పగా చేస్తామన్నారు.